## పేదల ప్రజల ఆశాజ్యోతి!



కోదాడ అర్బన్, మే 19 (ఆంధ్రప్రభ) : దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అలుపెరగని యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కోదాడ పట్టణంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా వారి ఫోటోకు పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, షేక్ బాలేమియా ,షేక్ జానీ అభ్యుదయ అకాడమీ నాయకులు మొలుగూరి సురేష్, కవిత, నందిపాటి సతీష్, రామారావు, వెంకన్న ,నరసయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**నడిగూడెంలో...**

సుందరయ్య చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లం కొండ వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయ కులు ఎస్కే లతిబాబు, బీరవెల్లి సుధాకర్ రెడ్డి కోరట్ల ప్రసాద్, వినోద్, మళ్లీ పెళ్లి కళ్యాణ్, తిరుమలి, వీరయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిక



మునగాల, మే 19 (ఆంధ్రప్రభ): మునగాల ఎస్సీ కాలనీకి చెందిన లంజపల్లి. సురేష్ బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో కి చేరినట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల. జైపాల్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఈదారావు సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు చింతకాయల నాగరాజు, లంజపల్లి శ్రీను, జాన్, ఎల్ఐసి అంజిబాబు ఎల్ వెంకన్న పాల్గొన్నారు.

## తాడ్వాయి సొసైటీ అవకతవకలపై విచారణ

మునగాల, మే 19 (ఆంధ్రప్రభ) : తాడువాయి సొసైటీ అవకతవకలపై ఈనెల 21 నుంచి 23 తేదీ వరకు సొసైటీ పరిధిలోని రైతులకు విచారణ నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ తాడువాయి సొసైటీ విచారణ అధికారి ఇందిరా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాడ్వాయి సహకార సంఘంలో గతంలో రుణాలు పొంది తిరిగి చెల్లించిన రైతులు జమకాని రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే రసీదుల ఆధారంగా వారి యొక్క అభ్యంతరాలు తెలపాలని అన్నారు. ఈనెల 21 న విజయరాఘవపురం, నరసింహులగూడెం, కలకోవ 22న తాడ్వాయి, వెంకటరాంపురం, మాధవరం జగన్నాధపురం 23 న నేలమర్రి, రేపాల ఆయా గ్రామాల రైతులు విచారణలో హాజరుకావాలన్నారు. 3 రోజులపాటు సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులు హాజరై అభ్యంతరాల తో పాటు రైతులు వారి పూర్తి సమాచారం అందించాలని తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి



నడిగూడెం, మే 19 (ఆంధ్రప్రభ) : సూర్యాపేట జిల్లా,నడిగూడెం మండలం, కోడిపుంజులగూడెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో 3 పాడి గేదెల మరణించడం జరిగింది. రెండు గేదెలు తీగల యుగంధర్ వి, ఒకటి సైదిరెడ్డి ది.వీటి విలువ దాదాపుగా రెండు లక్షల విలువ ఉంటుంది. ప్రభుత్వం నుండి సహాయం అందించాల్సిందిగా కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి, వేధింపులు

మోత్కూర్,మే 19 (ఆంధ్రప్రభ): మోత్కూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో ఓ మైనర్ బాలుడు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికపై లైంగిక దాడి ,వేధింపులకు పాల్పడుతుండడంతో సోమవారం ఆ మైనర్ బాలుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు విలేకరులకు తెలిపారు. బాధిత బాలిక తల్లిదండ్రులు స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ,తమ విచారణ లో బాలుడి పై చేసిన ఆరోపణలు నిజమని నిర్ధారణ కావడంతో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం మైనర్ బాలుడిని జువైనల్ హోమ్ కి తరలించినట్లు తెలిపారు.

# ఆ కాలం ఏమి నేర్పింది?



(సేకు శ్రీనివాసరావు కోశాధికారి, కోదాడ రచయితల సంఘం కోశాధికారి)

నడిగూడెం, మే 19 (ఆంధ్రప్రభ) : పొలం గట్లపై నడిపించి, తడబడకుండా నిలదొక్కుకోవటం నేర్పింది. వాగు పక్కన నీటి చెలిమలు తీయించి, శోధించే తత్వం నేర్పింది. సీతాఫలాల కోసం చెట్ల చుట్టూ తిరిగించి,అన్వేషణ నేర్పింది. తుమ్మ ముల్లు, పల్లేరు గాయాల గుచ్చులతో, జీవితం పూలపాన్పు కాదని నేర్పింది. చిన్న చిన్న దెబ్బలు తగిలితే,నల్లాలం ఆకు పసరు పోయించి,చిన్న చిన్న ఇంటి వైద్యం చిట్కాలు నేర్పింది.చెట్టుమీద మామిడికాయను గురిచూసి కొట్టడం,లక్ష్యాన్ని ఛేదించడం నేర్పింది.నిండు బిందెను నెత్తి మీద పెట్టి,నీళ్లు మోయించి,జీవితమంటే బరువు కాదు,బాధ్యత అని నేర్పింది. బావి నుండి బొక్కెనతో నీళ్లు తోడించి, బాలన్స్‌గా బరువు లాగటం నేర్పింది. ఇంటి ముంగిటకు అతిథి దేవతలు,హరిదాసులు గంగిరెద్దులను రప్పించి, ఉన్న దాంట్లో కొంత పంచుకునే గుణం నేర్పింది. విస్తరిలో అన్నం అంచులు దాటి కింద పడిపోకుండా తినే ఒద్దికను నేర్పింది.ఒక్క పిప్పర్మెంట్ ను బట్ట వేసి కొరికి ముక్కలు చేసి,కాకి ఎంగిలి పేరుతో,స్నేహితులతో పంచుకోవటం నేర్పింది.ముళ్ళు గుచ్చుకోకుండా,ఒక్కటొక్కటిగా రేక్కాయలు తెంపే ఓర్పును నేర్పింది. దారంతో విల్లును చేయించి, వస్తు తయారీ మెళకువలు నేర్పింది. అత్తా, మామా, అన్నా వదినా, అమ్మమ్మా, నాయనమ్మా, తాతయ్యా వరుసలతో ఊరు ఊరంతా ఒక కుటుంబమనే ఆత్మీయత నేర్పింది.ధైర్యంగా బ్రతికే పాఠాలను నేర్పిన మన బాల్యానికి జీవితాంతం రుణపడి ఉందాం.

## భారతీయ హస్తకళలు అద్భుతం



ప్రింటింగ్ వేస్తున్న బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్ గానేత్ విన్ ఓవెన్

చౌటుప్పల్, మే 19 (ఆంధ్రప్రభ) : భారతీయ హస్తకళలు అద్భుతమైన వని బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గానేత్ విన్ ఓవెన్ ప్రశంసించారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్‌టైల్ పార్కులోని మిమీ క్రాఫ్ట్స్ హస్తకళల కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. అక్కడ గిరిజన కళతో తయారుచేసిన అలంకరణ వస్తువులను పరిశీలించారు. ప్రాచీనమైన బాతిక్ పద్ధతిలో మైనాన్ని పూసి వివిధ రకాల ఆకృతులతో రంగులు అద్ది ఫ్యాషన్ తయారుచేసే పద్ధతిని తిలకించారు.భారతీయులు పూర్వ కాలం నాటి పద్ధతిలో పత్తితో నేసిన నూలుపై టై అండ్ డై, స్క్రీన్, బ్లాక్ ప్రింటింగ్ చేసి చీరలు, డ్రెస్ మెటీరియల్ తయారు చేస్తున్న హస్త కళాకారుల పనితనాన్ని పరిశీలించారు. తాను స్వయంగా బ్లాక్‌ను చేత పట్టుకొని రంగులో ముంచి వస్త్రప్రింటింగ్ చేసి భారతీయ హస్తకళలపై తన అభిమానాన్ని చాటుకున్నారు. హస్త కళాకారులను, ప్రాచీన హస్తకళలకు గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్న కృష్ణమూర్తి, పుష్పలతలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మిమి క్రాఫ్ట్స్ నిర్వాహకుడు, ఫ్యాషన్ డిజైనర్ కే. కృష్ణమూర్తి మాట్లాడుతూ, భారతీయ హస్తకళలు ఎంతో ప్రాచీనమైనవని, విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందాయని తెలిపారు. యాంత్రికరణ, పారిశ్రామికీకరణ పెరిగినా కూడా ఈ భారతీయ హస్త కళలకు గౌరవం పెంచేందుకు, ఇవి అంతరించిపోకుండా కాపాడేందుకు ప్రాచీనతకు, ఆధునికతను జోడించి తన వంతు కృషి చేస్తున్నట్టు చెప్పారు. మిమీ క్రాఫ్ట్స్ నిర్వాహకురాలు పుష్పలత బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్‌ను హస్తకళ శాలువాతో సన్మానించారు.

## సుందరయ్య ఆశయాలు సాధించాలి



మునగాల, మే 19 (ఆంధ్రప్రభ) : దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు సాధించాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి.శ్రీరాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో 40వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం రాజు దోపిడీ, భూస్వాముల వెట్టిచాకిరి వ్యవస్థను ఎదిరించి దున్నే వాడికి భూమి అనే నినాదంతో రైతులను సమీకరించారాని అన్నారు.రజాకార్లకు ఎదురొడ్డి,బడుగు బలహీన వర్గాలకు అయన గొంతుక అయ్యారాని తెలిపారు. సుందరయ్య జీవితం పేదల కోసం,సమాజ సమానత్వం కోసం అంకితమైనారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, బచ్చలికూర స్వరాజ్యం,సైదా, జిల్లా నాయ కులు దేవరం వెంకటరెడ్డి,మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, వెంకటాద్రి, వినోద్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునగాల ఇన్‌చార్జి తహశీల్దారుగా సత్యనారాయణ

మునగాల, మే 19 (ఆంధ్రప్రభ) : మునగాల ఇంచార్జ్ తాసిల్దారుగా సత్యనారాయణ సోమవారం విధులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన తాసిల్దార్ ఆంజనేయులు యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ కావడంతో తాను ఇంచార్జి బాధ్యతలు చేపడుతున్నట్లు తెలిపారు. మునగాల మండలంలో రెవిన్యూ సమస్యలకు తన వంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-మే-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942511453 | భీమిశెట్టి శ్రీజ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


**సహారా ఇండియా బాండ్ పోయినవి**

మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామనికి చెందిన బట్టు మాధవరెడ్డి తండ్రి మల్లారెడ్డికు చెందినటువంటి సహారా ఇండియా బాండ్ నెంబరు 925010831001, 925010831002 గల బాండ్ పేపరు ఏప్రిల్ నెలలో కుక్కడం నుండి నల్గొండకి వెళ్తుండగా మార్గమధ్యంలో పోయినవి ఇట్టి సహారా ఇండియా బాండ్ పేపర్ దొరికిన వారు ఈ క్రింది నెంబర్ 9963036892కు తెలుపగలరు.


**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**బంగారు ఆభరణాలైన తనఖా ఉంచిన ఆస్తుల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన**

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క బహిరంగ వేలం దిగువ పేర్కొనబడిన శాఖ వద్ద యాక్సిస్ బ్యాంక్ ద్వారా నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు హామీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు ("గోల్డ్ లోన్ సౌకర్యం") తనఖా ఉంచుటపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సౌకర్యం పొందారు. పొందిన బంగారు రుణ సౌకర్యం నిమిత్తం వారు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించుటకు రుణగ్రహీతలు / గ్యారంటార్లకు తెలుపుతూ రుణగ్రహీతలు / గ్యారంటార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. రుణగ్రహీతలు/గ్యారంటార్లు చెల్లించవలసిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు వారు తనఖా ఉంచిన వాటిని స్వాధీనపర్చుకుని మరియు "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే, "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏది ఉంటే అలాగే" మరియు "ఎటువంటి రుణబాధ్యత లేకుండా" 30 మే, 2025 (తేది)న మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 (వేలం సమయం) వరకు దిగువ ఆస్తి షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా పేర్కొనబడిన తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించారు.

**రుణగ్రహీతలు మరియు చెల్లించవలసిన బకాయి మొత్తం యొక్క వివరాలు**

| క్ర. సం. | శాఖ పేరు | రుణఖాతా నెంబరు | ఖాతాదారు పేరు | చెల్లించవలసిన మొత్తం బకాయి | డిమాండ్ నోటీసు తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | సూర్యాపేట | ***********6380 | రాజరికం నగేష్ | 151294 | 25-అక్టోబర్-24 | 22.1 | 19 |
| 2 | నల్గొండ | ***********0416 | వేముల సంధ్య రాణి | 598777.77 | 03-ఏప్రిల్-25 | 132.9 | 115.8 |
| 3 | మిర్యాలగూడ | ***********6157 | ఎండి. భానుబేగం | 262527 | 03-ఏప్రిల్-25 | 58 | 51.9 |
| 4 | మిర్యాలగూడ | ***********4620 | మహమ్మద్ అన్వర్ పాషా | 811657.28 | 08-ఏప్రిల్-25 | 176.3 | 158.22 |
| 5 | నకిరేకల్ టిజి | ***********0746 | వేముల గోపి | 57069 | 26-జూన్-23 | 12.1 | 12.05 |
| 6 | నకిరేకల్ టిజి | ***********5722 | కట్ల అపర్ణ | 199401 | 16-జనవరి-24 | 30 | 28.6 |
| 7 | నకిరేకల్ టిజి | ***********7852 | రూపాని కవిత | 67914 | 29-జనవరి-25 | 15.7 | 14.4 |
| 8 | సూర్యాపేట | ***********1993 | పెదమర్తి నాగరాజు | 78520 | 02-జనవరి-25 | 25 | 24 |

ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా తొలగించుటకు / వేలం తేదీ మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ వారు అధికారం కలిగి ఉన్నారు. మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 మధ్య (సమయం) ఆన్‌లైన్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) లో నిర్వహించబడును. వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) నకు దయచేసి లాగాన్‌కండి.

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్